వివేకానంద జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

జిల్లా స్థాయి యువజనోత్సవాల్లో కలెక్టర్ జితేశ్ వి పాటిల్

జ్యోతిప్రజ్వలన చేసి మాట్లాడుతున్న కలెక్టర్ జితేశ్ వి పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 25 (నమస్తే తెలంగాణ): స్వామి వివేకానంద జీవితాన్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ జితేశ్ వి పాటిల్ సూచించారు. జిల్లా క్రీడా, యువజన శాఖ ఆధ్వర్యంలో కొత్తగూడెం క్లబ్‌లో బుధవారం నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాల్లో ఆయన మాట్లాడారు. యువతపై అపారమైన భారం ఉంటుందని, ఏదైనా యువతతోనే సాధ్యం అవుతుందని అన్నారు. అందుకు అనుగుణంగానే యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కొమరం భీం ఇదే అటవీ ప్రాంతంలో తిరిగారని, రుద్రమదేవి ఆనవాళ్లు చంద్రుగొండ గుట్టలపై ఇంకా కనబడుతున్నాయని గుర్తుచేశారు. శక్తిమంతమైన వ్యక్తులు శక్తివంతమైన ప్రాంతం నుంచి వస్తారని అన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని దేశాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. డీఆర్‌డీవో విద్యాచందన, జిల్లా క్రీడా, యువజన శాఖాధికారి పరంధామరెడ్డి, జిల్లా సైన్స్ అధికారి చలపతిరావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు, మైనింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ జగన్మోహన్‌రాజు పాల్గొన్నారు.

'ప్రజాపాలన పేరిట ప్రజారోగ్యం పాతర'

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 25: ప్రజాపాలన అంటూ గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ సర్కారు.. రాష్ట్రంలో ప్రజారోగ్యాన్ని పాతరేసిందని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రా కామేశ్ విమర్శించారు. కొత్తగూడెంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ప్రజారోగ్య వ్యవస్థను ప్రభుత్వం గాలికి వదిలేయడంతో జనం విషజ్వరాలతో మంచం పడుతున్నారని దుయ్యబట్టారు. తొమ్మిది నెలలుగా పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో దోమల బెడద పెరిగిందని అన్నారు. ఫలితంగా ప్రజలందరూ డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా సహా ప్రమాదకర విష జ్వరాల బారిన పడుతున్నారని అన్నారు. గంధం మల్లికార్జున్‌రావు, సాయి, వీరూనాయక్, వంగా రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

రేపు హైదరాబాద్‌లో విద్యార్థి మహాగర్జన: ఎస్‌ఎఫ్‌ఐ

కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 25: విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 27న హైదరాబాద్‌లో నిర్వహించనున్న విద్యార్థి మహాగర్జనను జయప్రదం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి బుర్రా వీరభద్రం కోరారు. స్థానిక ప్రభుత్వ కళాశాలలో బుధవారం జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. నాయకులు అభిమన్యు, నాగకృష్ణ, రామ్‌చరణ్, సాయి, రాము, పవన్ తదితరులు పాల్గొన్నారు.

'ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోవాలి'

కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 25: జిల్లాలోని ప్రభుత్వ, మండల ప్రజా పరిషత్, జిల్లా పరిషత్, మున్సిపాలిటీ పాఠశాలల్లో చదువుకుంటున్న ఎస్సీ విద్యార్థులు ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాల కోసం 'ఈ-పాస్' వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి అనసూయ బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తమ కుల, ఆదాయ ధ్రువపత్రాలు, బోనఫైడ్ సర్టిఫికెట్, బ్యాంక్ ఖాతా బుక్‌లతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సదరు దరఖాస్తుకు ఆయా ధ్రువపత్రాల జిరాక్సులను జతపర్చి పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, హాస్టల్ వార్డెన్లకు అందజేయాలని సూచించారు. పూర్తి వివరాల కోసం 9849954020, 9849689815 నంబర్లను సంప్రదించాలని కోరారు.

'బాలు పాటలు.. ఎప్పటికీ సజీవం..'

పాల్వంచ, సెప్టెంబర్ 25: గాన గంధర్వుడు ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం (బాలు) మన మధ్యలేకున్నా ఆయన పాడిన పాటలు ఎప్పటికీ సజీవంగా ఉంటాయని పాల్వంచకు చెందిన ఆయన అభిమానులు, కళాకారులు, గాయకులు పేర్కొన్నారు. బాలు వర్ధంతి సందర్భంగా పాల్వంచలోని ఖాసీం మెగా ఫ్యాన్స్, గాయకుల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా బాలు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శ్రీవెంకటేశ్వర కళా నాట్యమండలి అధ్యక్షుడు బాష, రమీం, మౌలానా, మీరా, జానీ, సిద్ధు, రసూల్ పాల్గొన్నారు.

'మాదక ద్రవ్యాల నిర్మూలన ప్రతి పౌరుడి బాధ్యత'

కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 25: మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలను నిర్మూలించడం ప్రతి పౌరుడి బాధ్యత అని కొత్తగూడెం త్రీటౌన్ ఇన్‌స్పెక్టర్ కాగితోజు శివప్రసాద్ అన్నారు. డ్రగ్స్ నివారణ అనే అంశంపై స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణలో బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాలను నిర్మూలించేందుకు పోలీస్ శాఖ కృషి చేస్తోందని అన్నారు. ప్రజలు కూడా తమ వంతు బాధ్యతగా పోలీసులకు సహకరించాలని కోరారు. ఎవరైనా గంజాయి వంటి మత్తు పదార్థాలను విక్రయించినా, వినియోగించినా వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. వెంటనే తాము స్పందించి వాటి నిర్మూలనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఏఎస్సై రఘు, సిబ్బంది హేమీలాల్, వెంకట్, నాగరాజు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సీఎంపీఎఫ్ అధికారులతో త్రైపాక్షిక సమావేశం

కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్ 25: సింగరేణి ప్రధాన కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సింగరేణి ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై సీఎంపీఎఫ్ అధికారులతో బుధవారం సింగరేణి యాజమాన్యం, యూనియన్ నాయకులు త్రైపాక్షిక సమావేశం నిర్వహించారు. అదేవిధంగా పెన్షన్ అదాలత్‌పై సమీక్షించారు. సీ కేరీర్స్ పోర్టల్ ద్వారా ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులకు సంబంధించి సీఎంపీఎఫ్, పెన్షన్, వితంతు పెన్షన్ క్లెయిముల పరిష్కారం, 2023-24 సంవత్సరానికి ఉద్యోగులందరికీ సీఎంపీఎఫ్ స్లిప్పుల పంపిణీ, రివైజ్డ్ పెన్షన్ ఆర్డర్ కాపీల పంపిణీ తదితర విషయాలపై తీసుకున్న చర్యల గురించి అధికారులు చర్చించారు. జీఎం సుబ్బారావు, సామ్యూల్ సుధాకర్, కవితా నాయుడు, సీఎంపీఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ ఎం.కనకమ్మ, గుర్తింపు సంఘం నుంచి ఎస్‌వీ రమణమూర్తి, ప్రాతినిధ్య సంఘం నుంచి పీతాంబరం తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, **KOTHAGUDEM** Branch Rep. by its Branch Manager it is stated that one **KALVA VENKATESH** S/o. Santhosh Rao, **Aged :32**Years, **R/o.** H.No.20-4-87,Hamali Colony, Palvoncha Town and Mandal, Bhadradri Kothagudem District is creating mortgage against his property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within **3** days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

SHEDULE OF THE PROPERTY

RCC Building bearing H.No 20-4-87/1 (Part) with a plinth area of 200 Sq Feet, ACC Roofed House witha plinth area of 100 Sq.feet in the house site of an extent of 153 Sq.yards 127.92 Sq.meters situated at Hamali Colony, Palvoncha Town and Madanl, Bhadradri Kothagudem District, SRO Limts of Kothagudem, bounded by: **EAST:** House of Brahmam, **WEST:** Municipal Road, **NORTH:** Own Place of Vendor, **SOUTH :** House of Ghouse.

PALIVELA GANESH BABU
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278
Kothagudem Dt :25.09.2024

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ఆసుపత్రులకు 'అనారోగ్యం'..!

ఔను..! జిల్లాలోని ఆసుపత్రులకు 'అనారోగ్యం' సోకింది..!! ఎన్నెన్నో ఆరోగ్య సమస్యలు ఒక్కసారిగా చుట్టుముట్టాయి. వైద్యులు-సిబ్బంది తగినంతమంది లేరు. చాలినన్ని మందులు లేవు. కొన్నిచోట్ల కనీస వసతులు కరువయ్యాయి. మరికొన్నిచోట్ల శుభ్రత లోపించింది. వీటి ఫలితంగా రోగులు నరకం అనుభవిస్తున్నారు. ఆసుపత్రులను పట్టిపీడిస్తున్న ఈ 'అనారోగ్య' సమస్యలను తెలుసుకునేందుకు, అక్కడి వాస్తవ పరిస్థితులను పరిశీలించేందుకు బీఆర్‌ఎస్ రంగంలోకి దిగింది. నాయకులు ఎక్కడికక్కడ ఆస్పత్రులను బుధవారం సందర్శించి, సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చారు. ప్రజారోగ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోని ఫలితంగా ఆసుపత్రులు అధ్వానంగా తయారయ్యాయని, రోగులు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారని బీఆర్‌ఎస్ నాయకులు చెప్పారు.

వైద్య సేవలు, సదుపాయాలను రోగుల నుంచి తెలుసుకుంటున్న బీఆర్‌ఎస్ నాయకులు

ములకలపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన బీఆర్‌ఎస్ నాయకులు

బూర్గంపహాడ్ పీహెచ్‌సీలో..

సారపాక, సెప్టెంబరు 25: బూర్గంపహాడ్ సీహెచ్‌సీలో కనీస వసతులు కూడా కరువయ్యాయి. మరుగుదొడ్లు అధ్వానంగా ఉన్నాయి. కిటికీలు, సింకులు, తలుపులు దెబ్బతిన్నాయి. నీటి సరఫరా లేదు. దీంతో ఇవి నిరుపయోగంగా మారాయి. రోగులకు సరిపడినంత భోజనం పెట్టడం లేదు. ఆస్పత్రి లోపల-బయట దుర్గంధం వెలువడుతున్నది. ఈ ఆసుపత్రి ఆధునీకరణకు అప్పటి ఎమ్మెల్యే రేగా కాంతారావు రూ.2.70కోట్లు మంజూరు చేయించారు. వీటికి నేటికీ అతీగతీ లేదు. ఈ ఆస్పత్రిని బీఆర్‌ఎస్ నాయకులు గోపిరెడ్డి రమణారెడ్డి (మండల అధ్యక్షుడు), సానికొమ్ము శంకర్‌రెడ్డి (బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు), భూపెల్లి నర్సింహారావు, సాధిక్‌పాషా, గుల్ మహ్మద్, బొల్లు సాంబ తదితరులు సందర్శించారు.

సులానగర్ పీహెచ్‌సీలో..

టేకులపల్లి, సెప్టెంబర్ 25: మండలంలోని సులానగర్ పీహెచ్‌సీలో సిబ్బంది తగినంతమంది లేరు. స్టాఫ్ నర్స్,ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మందుల కొరత తీవ్రంగా ఉంది. సీజనల్ వ్యాధులతో వస్తున్న రోగులకు వైద్య సేవలు, మందులు సరిగ్గా అందడం లేదు. ''ఒకవైపు- చుట్టుముడుతున్న సీజనల్ వ్యాధులు, మరోవైపు- అధ్వాన స్థితిలో ఆస్పత్రి. అక్కడికి వెళ్తే మా జబ్బు నయమవుతుందన్న నమ్మకం కలగడం లేదు. ప్రైవేటు ఆస్పత్రికెళ్లేంత స్తోమత లేనోళ్లం. మేం నరకం అనుభవిస్తున్నాం'' అని, రోగులు ఆవేదన వ్యక్తం చేశారని, ప్రజారోగ్యాన్ని విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహంతో ఉన్నారని బీఆర్‌ఎస్ నాయకులు చెప్పారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు బొమ్మెర్ల వరప్రసాద్ గౌడ్, బోడ బాలునాయక్ సందర్శించారు.

ములకలపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో..

ములకలపల్లి, సెప్టెంబర్ 25: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి కేసీఆర్ ప్రభుత్వం కోటిన్నర రూపాయల వ్యయంతో నూతన భవనాన్ని నిర్మించింది. ఇప్పుడు ఇది పూర్తి అధ్వానంగా మారింది. వైద్య సిబ్బంది తగినంతమంది లేరు. మందుల కొరత ఉంది. కనీసం సెలైన్లు కూడా తగినన్ని లేవంటే.. ఇక్కడి పరిస్థితి ఎంతగా దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ఈ ఆస్పత్రి మెరుగ్గా ఉండేదని, ఇప్పుడు పూర్తి అధ్వానంగా మారిందని రోగులు అభిప్రాయపడ్డారని బీఆర్‌ఎస్ నాయకులు చెప్పారు. ఈ ఆస్పత్రిని సందర్శించిన వారిలో పార్టీ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, నాయకులు శనగపాటి సీతారాములు, బండి కొమరయ్య, సున్నం బాబురావు, పుష్పాల చందర్‌రావు, కోండ్రు సుందర్‌రావు తదితరులు ఉన్నారు.

అశ్వాపురం పీహెచ్‌సీలో..

అశ్వాపురం, సెప్టెంబర్ 25: స్థానిక పీహెచ్‌సీలో ఇద్దరు డాక్టర్లకుగాను ఒక్కరే ఉన్నారు. మరో పోస్టు ఖాళీగా ఉంది. సిబ్బంది కూడా తగినంతమంది లేరు. మందుల కొరత తీవ్రంగా ఉంది. తమకు సరైన వైద్య సేవలు అందడం లేదని ఇక్కడి రోగులు ఆవేదన వ్యక్తం చేసినట్లు బీఆర్‌ఎస్ నాయకులు చెప్పారు. ఈ ఆస్పత్రి పరిస్థితిని మెరుగుపరిచేందుకు అధికారులు శ్రద్ధ చూపాలని రోగులు కోరుకుంటున్నట్లు చెప్పారు. వారిని నాయకులు పరామర్శించారు. పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, నాయకులు కంచుగట్ల వీరభద్రం (మాజీ వైస్ ఎంపీపీ), వెన్న అశోక్‌కుమార్, సూదిరెడ్డి గోపిరెడ్డి, మేడవరపు సుధీర్, చుంచు రామ్మూర్తి పాల్గొన్నారు.

పినపాక ప్రభుత్వ ఆసుపత్రిలో..

పినపాక, సెప్టెంబర్ 25: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యలు తాండవిస్తున్నాయి. 24 గంటలపాటు సేవలందించాల్సిన ఈ ఆసుపత్రిలో కేవలం ఒకే ఒక్క డాక్టర్ ఉన్నారు. నిత్యం పెద్ద సంఖ్యలో వచ్చే రోగులకు వైద్య సేవలు అందడం లేదు. మందుల కొరత కూడా ఉంది. ఈ ఆసుపత్రిలో మరో ముగ్గురు డాక్టర్లను నియమించాలని, ఖాళీ పోస్టులన్నీ భర్తీ చేయాలని, మందుల కొరత తీర్చాలని బీఆర్‌ఎస్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇక్కడి పరిస్థితులను మెరుగుపరచడంపై జిల్లా వైద్యారోగ్య శాఖాధికారులు శ్రద్ధ చూపాలని కోరారు. ఈ ఆసుపత్రిని సందర్శించిన వారిలో బీఆర్‌ఎస్ నాయకులు కోలేటి భవానీశంకర్, వెంకటేశ్వరరెడ్డి, చింతపంటి సత్యం, బత్తుల వెంకటరెడ్డి, కాసిరెడ్డి, నాసర్‌రెడ్డి, చిర్ర రాములు ఉన్నారు.

సమస్యలమయంగా మాతాశిశు వైద్యశాల

ఆసుపత్రి పరిశీలనలో బీఆర్‌ఎస్ నేతలు

ఆస్పత్రిలో పర్యటించి మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నేతలు

రామవరం, సెప్టెంబర్ 25: బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపులో భాగంగా పార్టీ మండల శాఖ బాధ్యులు మాతాశిశు ఆస్పత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హాస్పిటల్ మొత్తం సమస్యలతో నిండిపోయిందని, వైద్యుల కొరత వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఆరోపించారు. కేవలం ఇద్దరు డాక్టర్లతో ఇంత పెద్ద హాస్పిటల్ నడిపిస్తున్నారని, మందుల కొరత తీవ్రంగా ఉందని హాస్పిటల్ సిబ్బంది స్వయంగా మందులను బయట నుంచి తెచ్చుకోవాలని పేషెంట్లకి చెబుతున్నారని అన్నారు. కరెంట్ సమస్య తీవ్రంగా ఉన్నందున తక్షణమే ఇక్కడ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నీటి సమస్యను కూడా పరిష్కరించాలని కోరారు. ఎంతో ముఖ్యమైన బ్లడ్‌బ్యాంక్ ఈ హాస్పిటల్లో లేకపోవడం చాలా దౌర్భాగ్యమని అన్నారు. సంకుబాపన అనుదీప్, మాజీ ఎంపీపీ బదావత్ శాంతి, రాసూరి శంకర్, మందుల జయరాజు, నవతన్, కలకోటి ఐలయ్య, బాచి, యూసుఫ్, రామంచి శ్రీనివాస్, బావు సతీష్, మున్ను, వసీం, శ్రీనివాస్, ఆట శ్రీకాంత్, గూడెల్లి ముఖేశ్, సలిగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థులందరూ ఉన్నతంగా ఎదగాలి'

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 25: ప్రభుత్వం కల్పించిన వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ వనజ సూచించారు. తద్వారా విద్యార్థులందరూ ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. స్థానిక కళాశాలలో బుధవారం నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకల్లో ఆమె మాట్లాడారు. ఈ విద్యాసంవత్సరంలో ఇక్కడి విద్యార్థులందరూ అధిక ఉత్తీర్ణత సాధించాలని, మెరుగైన ఉద్యోగ అవకాశాలు పొందాలని అభిలషించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బత్తుల కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. డాక్టర్ పూల చెన్నారావు, వెంకటేశ్వర్లు, విద్యా ప్రవీణ, అనురాధ, డాక్టర్ వెంకన్న, అంజని, అనిత, శివజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

దాతల సాయం కోసం ఎదురుచూపు

పాల్వంచ, సెప్టెంబర్ 25: పట్టణానికి చెందిన మిర్యాల నాగేశ్వరరావు - వీరలక్ష్మి దంపతుల 21 ఏళ్ల కుమారుడు సైదేశ్వరరావు లివర్ డ్యామేజీతో ప్రస్తుతం హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కూలి పనులు చేసుకొని జీవించే ఈ దంపతుల ఒక్కగానొక్క కుమారుడు సైదేశ్వరరావు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా అతడు టాటా ఏస్ ట్రాలీ డ్రైవర్‌గా పనిచేస్తూ తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉంటున్నాడు. ఇలాంటి పరిస్థితుల్లో అతడి లివర్ డ్యామేజీ కావడంతో నిమ్స్ వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఈ క్రమంలో వైద్య ఫీజులు, అక్కడి ఇతరత్రా ఖర్చులు ఆ నిరుపేద దంపతులకు మోయలేని భారంగా మారాయి. ఈ విషయం తెలుసుకున్న పాల్వంచ వర్తక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాశ్ తనవంతుగా రూ.5 వేల సాయాన్ని అందించారు. ఇంకా దాతలెవరైనా ఉంటే తమ కుమారుడిని బతికించేందుకు సహకరించాలని ఆ తల్లిదండ్రులు కోరుతున్నారు.

విద్యార్థుల వివరాలు 'ప్రశస్త'లో నమోదు చేయాలి

పాల్వంచ, సెప్టెంబర్ 25: ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల వివరాలను ప్రశస్త యాప్‌లో నమోదు చేయాలని జిల్లా సెక్టోరియల్ అధికారి సైదులు సూచించారు. పాల్వంచలోని బొల్లోరుగూడెం ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు, వారి మానసిక పరిస్థితి, వైకల్యాలను గుర్తించేందుకు ఈ వివరాలు ఎంతో ఉపకరిస్తాయని అన్నారు. అనంతరం ఈ యాప్‌పై వారికి అవగాహన కల్పించారు. కోర్సు డైరెక్టర్ ప్రకాశరావు, ఆర్‌పీ రామారావు, ఎఫ్ఏవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు అనుగుణంగా సీట్లు పెంచాలి'

రామవరం, సెప్టెంబర్ 25: రాష్ట్రంలోని మెడికల్ కాలేజీల్లో ఈ ఏడాది జరిగే ప్రవేశాల్లో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు చేస్తున్నందున దీనికి అనుగుణంగా ఎంబీబీఎస్ సీట్లను కూడా పెంచాలని మైనార్టీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ యాకూబ్‌పాషా బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. త్వరలో ఎంబీబీఎస్ కౌన్సెలింగ్ ప్రారంభం కానున్నందున ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు చేస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల రిజర్వేషన్లలో కోత జరుగుతుందని అన్నారు.

ట్రాక్టర్ బోల్తా పడి యువకుడు మృతి

అశ్వారావుపేట, సెప్టెంబర్ 25: ట్రాక్టర్ బోల్తా పడడంతో యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. ఏపీలోని ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం కామయ్యపాలెం గ్రామస్తుడు కొత్తపల్లి వెంకటేశ్వరరావు(22) ఆయిల్‌పాం గెలలను ట్రాక్టర్‌లో అశ్వారావుపేట ఫ్యాక్టరీకి బుధవారం తీసుకొస్తున్నాడు. అశ్వారావుపేట మండలం పాపిడిగూడెం సమీపంలో ఈ ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడింది. వెంకటేశ్వరరావు అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాద స్థలాన్ని యయాతిరాజు పరిశీలించి వివరాలు సేకరించారు మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి తల్లి వరలక్ష్మి ఫిర్యాదుతో ఎస్సై కేసు నమోదు చేశారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

చండ్రుగొండ, సెప్టెంబర్ 25: మండలంలోని అయ్యన్నపాలెం వద్ద మంగళవారం రాత్రి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను ఎస్సై జి.స్వప్న పట్టుకున్నారు. వాటిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కేసును ఎస్సై దర్యాప్తు చేస్తున్నారు.

శుభ్రం.. శుభం..!

శుభ్రత పాటిస్తే.. శుభం కలిగినట్లేనన్న విషయం మీకు తెలుసా..! సీజనల్ వ్యాధులకు ప్రధాన కారణం దోమల వ్యాప్తి. దోమల పుట్టుకకు-వ్యాప్తికి అసలు మూలం అపరిశుభ్రత. ప్రతి ఒక్కరూ తమ ఇంటిని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే దోమల బెడద ఉండదు, సీజనల్ వ్యాధులు ఉండవు. చుట్టూ శుభ్రంగా-ఆహ్లాదకరంగా ఉంటే.. శారీరకంగానే కాదు, మానసికంగానూ ఉల్లాసంగా ఉంటుంది. అందరూ శుభ్రత పాటించాలని, అందరూ శుభంగా ఉండాలని కోరుకుంటూ 'స్వచ్ఛ సేవా'ను ప్రభుత్వం చేపట్టింది. ఇల్లెందు మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యాదగిరి, యూఎఫ్‌డబ్ల్యూసీ వైద్యాధికారి డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ మానస తదితరులు పాల్గొన్నారు. సింగరేణి ఇల్లెందు ఏరియాలోని ఏటీబీ సెల్ ఆవరణలో జీఎం జాన్ ఆనంద్, అధికారులు కలిసి చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. అధికారులు బొల్లం వెంకటేశ్వర్లు, జీవీ మోహన్‌రావు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. సారపాక ప్రధాన సెంటర్‌లో అవగాహన ర్యాలీని, మానవహారాన్ని ఐటీసీ సహకారంతో వావ్ సంస్థ నిర్వహించింది. స్వచ్ఛత పాటిస్తామంటూ విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఎంపీడీవో జమలారెడ్డి, ఐటీసీ అడ్మిన్ మేనేజర్ చెంగల్‌రావు, వావ్ సంస్థ బాధ్యులు రమ్య, సౌజన్య, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు. లక్ష్మీదేవిపల్లి, పాల్వంచ మండలాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఎంపీడీవోలు చలపతిరావు, విజయభాస్కర్‌రెడ్డి, జగన్నాథపురం పీహెచ్‌సీ డాక్టర్లు రాజు, కృష్ణకుమారి, ఎంపీవో నారాయణ, డీఈ శివయ్య తదితరులు పాల్గొన్నారు. ఎంపీవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కొత్తగూడెంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

– ఇల్లెందు రూరల్/సారపాక/లక్ష్మీదేవిపల్లి/పాల్వంచ రూరల్/కొత్తగూడెం అర్బన్, సెప్టెంబర్ 25

ఇల్లెందు రూరల్: కార్మికులతో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ యాదగిరి, డాక్టర్ మురళీకృష్ణ

కొత్తగూడెం అర్బన్: వైద్య పరీక్షలు చేయించుకుంటున్న మున్సిపల్ సిబ్బంది

లక్ష్మీదేవిపల్లి :వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో

ఆరోగ్యం.. ఆనందం.. ఆయుష్షు..!

ఈ లోకంలో 'సంపన్నులు' ఎవరో తెలుసా..?! ఆస్తులు.. అంతస్తులు, నగదు.. నగలు- ఇవి మాత్రమే ఉన్నవారు కాదు. ఇవేవీ ఉన్నా, లేకపోయినా.. 'సంపూర్ణ ఆరోగ్యం' ఉన్న వారే 'సంపన్నులు'..! ఆరోగ్యంతో ఆనందం..!! ఈ రెండూ బాగుంటేనే ఆయుష్షు నిండుగా ఉంటుంది. ఆరోగ్యాన్ని మించిన మహాభాగ్యం లేనే లేదని మన పెద్దలు ఏనాడో చెప్పిన సంగతి మనందరికీ తెలిసిందే కదా..! మనమంతా ఆరోగ్యంగా ఉండాలంటే ముందుగా కావాల్సింది పరిశుభ్రత. 'పరిశుభ్రత' అనగానే మనకు గుర్తుకొచ్చేది పారిశుధ్య కార్మికులు. రోజూ చెత్తాచెదారం మధ్య విధులు నిర్వహిస్తున్న, మొత్తం సమాజాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు శ్రమిస్తున్న పారిశుధ్య 'యోధుల' ఆరోగ్యాన్ని కాపాడేందుకు వారికి ప్రత్యేకంగా వైద్య శిబిరాలను ప్రభుత్వం బుధవారం నిర్వహించింది. అశ్వారావుపేట పంచాయతీ కార్యాలయంలో పీహెచ్‌సీ డాక్టర్ రామ్‌దాసు వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య పరీక్షలు చేసి మందులు ఇచ్చారు. అన్నపురెడ్డిపల్లి మండలంలోని రాజాపురంలో శిబిరాన్ని ఎర్రగుంట ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది నిర్వహించారు. తహసీల్దార్ జగదీశ్వర్ ప్రసాద్, ఎంపీడీవో మహాలక్ష్మి పాల్గొన్నారు. చండ్రుగొండలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో అశోక్, డాక్టర్ వెంకటప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు. దుమ్ముగూడెం పీహెచ్‌సీలో మల్టీపర్పస్ వర్కర్లకు డాక్టర్ పుల్లారెడ్డి వైద్య పరీక్షలు చేశారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ చైతన్య, సూపర్‌వైజర్ ఈశ్వరమ్మ, హెల్త్ అసిస్టెంట్ ధర్మయ్య పాల్గొన్నారు. ఇల్లెందు మండలం రొంపేడు, కొమరారంలో జరిగిన కార్యక్రమాల్లో పీహెచ్‌సీ డాక్టర్ కవిత పాల్గొన్నారు. పర్ణశాల పీహెచ్‌సీలో మల్టీ పర్పస్ వర్కర్లకు పీహెచ్‌సీ డాక్టర్ రేణుకారెడ్డి, పీహెచ్ఎన్ వెంకట నర్సమ్మ, హెచ్‌వీ అమ్మాజీ, హెచ్ఏ నాగేశ్వరరావు వైద్య పరీక్షలు చేశారు. – నమస్తే నెట్‌వర్క్

అన్నపురెడ్డిపల్లి: వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ ప్రియాంక

దుమ్ముగూడెం: వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ పుల్లారెడ్డి

సంక్షిప్తం

నేటి నుంచి ఆశా వర్కర్ల సమ్మె

సారపాక, సెప్టెంబరు 25: మోరంపల్లిబంజర్ వైద్యురాలు, హెచ్ఈవో, ఏఎన్ఎంలు సాగిస్తున్న వేధింపులను భరించలేని ఆశా వర్కర్లు గురువారం నుంచి నిరవధిక సమ్మెలోకి దిగనున్నారని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మాచారి తెలిపారు. మోరంపల్లిబంజర్‌లో బుధవారం ఆశా వర్కర్ల యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. వేధింపులపై ఉన్నతాధికారులు స్పందించకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.

'కొండా లక్ష్మణ్' విగ్రహావిష్కరణ

మణుగూరు టౌన్, సెప్టెంబర్ 25: తెలంగాణ పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని స్థానిక జడ్పీహెచ్ఎస్ వద్ద ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం ఆవిష్కరించి నివాళి అర్పించారు. తహసీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో తెల్లూరి శ్రీనివాసరావు, ఎంపీవో పల్నాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

లాభాల వాటా చెల్లించాలని వినతి

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 25: సింగరేణి కార్మికులకు లాభాల వాటా చెల్లించాలని కోరుతూ టీబీజీకేఎస్, బీఆర్‌ఎస్ నాయకులు ఎస్.రంగనాథ్, దిండిగాల రాజేందర్ బుధవారం ఏరియా జీఎం జాన్ ఆనంద్‌కు వినతి పత్రం ఇచ్చారు. నాయకులు జాఫర్ హుస్సేన్, అబ్దుల్ నబి, గిన్నారపు రాజేష్ పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 25: పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరుతూ రూపొందించిన కరపత్రాన్ని మండలంలోని ఒడ్డుగూడెం, రొంపేడు, ముకుందాపురం పంచాయతీల్లో బుధవారం రాష్ట్ర ప్రగతిశీల హమాలీ, మిల్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి ఆవిష్కరించారు. ఈ నెల 30న హైదరాబాద్‌లో జరిగే మహాధర్నాకు తరలిరావాలని కోరారు. నాయకులు నరాటి వెంకటేశ్వర్లు, మోహన్‌రావు, రామిశెట్టి నర్సింహారావు, తొగర సామేల్, సర్వయ్య, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే భూమి పూజ

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 25: మండలంలోని కావడిగుండ్ల పంచాయతీ చెన్నాపురం గ్రామంలో నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ బుధవారం భూమి పూజ చేశారు. పీఆర్ డీఈ శ్రీధర్ పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ కమిటీ ఎన్నిక

దమ్మపేట, సెప్టెంబర్ 25: పీఆర్‌టీయూ మండల కమిటీని బుధవారం నాగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. అధ్యక్షుడిగా పీవీవీఎస్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా ఎ.వెంకటేశ్వరరావు, గౌరవ అధ్యక్షుడిగా ఎస్‌కె.మస్తాన్, ఉపాధ్యక్షుడిగా మోహన్‌రావు, సహాయ కార్యదర్శిగా వెంకటరమణ, సహ అధ్యక్షుడిగా కె.కృష్ణమోహన్, కోశాధికారిగా సిహెచ్.శ్రీనివాసరావు, ప్రచార కార్యదర్శిగా డి.రామకృష్ణ, మహిళా ఉపాధ్యక్షురాలిగా శ్యామలాదేవి, కార్యదర్శిగా అమృతకుమారి ఎన్నికయ్యారు.

వ్యవసాయ విద్యార్థుల ప్రతిభ

అశ్వారావుపేట, సెప్టెంబర్ 25: కొత్తగూడెంలో బుధవారం జరిగిన జిల్లా స్థాయి యువజనోత్సవాల్లో వివిధాంశాల్లో స్థానిక వ్యవసాయ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. వారిని అసోసియేట్ డీన్ డాక్టర్ జె.హేమంత్ కుమార్ తదితరులు అభినందించారు.

వైద్యాధికారుల తనిఖీలు

భద్రాచలం, సెప్టెంబర్ 25: పట్టణంలోని ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లు, ఆసుపత్రులను ప్రోగ్రాం ఆఫీసర్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ఆర్‌పి.చైతన్య బుధవారం తనిఖీ చేశారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ఎండి.ఫయాజుద్దీన్ పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు

టేకులపల్లి, సెప్టెంబర్ 25: మాదక ద్రవ్యాలతో కలిగే నష్టాలపై టేకులపల్లి, బోడు పోలీస్ స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో ఎస్సైలు సురేష్, శ్రీకాంత్ బుధవారం అవగాహన సదస్సులు నిర్వ హించారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

దుమ్ముగూడెం, సెప్టెంబర్ 25: దుమ్ముగూడెం క్రాస్ రోడ్డు వద్ద అవగాహన ర్యాలీ నిసీఐ అశోక్ ఆధ్వర్యంలో ఎస్సై నిర్వహించారు. పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.